# వాస్తవం

డెయిలీ. కామ్

నిజం నిర్భయంగా

డిజిటల్ పత్రిక | మంగళవారం 14.10.2025 | ఎడిటర్:ఎం.కృష్ణా రెడ్డి (కె.ఆర్)



**కావలెను**

నీతిని వీడకుండా
నిజాన్ని కప్పిపుచ్చకుండా
స్వామి చేయకుండా
ఉన్నది ఉన్నట్లుగా రాస్తూ
అనతికాలంలోనే
అశేష పాఠకాదరణ పొంది

రిపోర్టర్లు
జిల్లా ప్రతినిధులు

నిఖార్సయిన జర్నలిజానికి ప్రతీక
స్వతంత్ర పాత్రికేయానికి చిరునామాగా
నిలిచిన వాస్తవం డిజిటల్ మీడియాకు
రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో
పాత్రికేయులు కావలెను

కె.ఆర్
ప్రధాన
సంపాదకులు
9618616110

# విలేకర్లు కావలెను

స్వంత ప్రింటింగ్ ఎడిషన్లతో
అత్యధిక సర్క్యులేషన్‌తో
ఎస్సార్కే గ్రూపు సంస్థల చైర్మెన్
బండారి మారుతి సారథ్యంలో
అక్షర యోధుడు
కె.ఆర్ సంపాదకత్వంలో

ప్రారంభమైన

తెలుగు దిన పత్రిక

జనం పవర్‌కు

జిల్లా స్టాపర్లు,
నియోజకవర్గ ఇన్‌ఛార్జులు,
మండల రిపోర్టర్లు కావలెను

8074124190 కి వాట్సాప్ చేయండి




## ప్రజా జర్నలిజమే ధ్యేయం

### వైభవంగా జనం పవర్, వాస్తవం దినపత్రికల ప్రింటింగ్ ఎడిషన్ ప్రారంభం

కరీంనగర్‌లో ఎడిషన్ ప్రారంభించడం ఆనందంగా ఉంది
ప్రభుత్వానికి ప్రజలకు మధ్య పత్రికలు వారధిగా ఉండాలి
ఎస్సార్కే గ్రూపు సంస్థల చైర్మెన్ బండారి మారుతి

సమాజ హితమే జనం పవర్, వాస్తవంల లక్ష్యం
జర్నలిజం విలువలను తప్పక కాపాడుతాం
ప్రధాన సంపాదకులు మానసాని కృష్ణా రెడ్డి





31-05-2025
శనివారం
తెలంగాణ

# జనం పవర్

ముఖ్యమంత్రి ఏకాకి అయ్యారా?

ఏడి?

వరద

ఉగ్రదాడులు చేస్తే ఊరుకోం

ఉగ్రశిబిరాలను మట్టిలో కలిపాం

ఆర్థిక సంక్షోభం

ప్రభుత్వ ఇంజినీర్ ఇంట్లో నోట్ల కట్టలు

ఉద్రిక్తత


TELTEL/2016/69862

# జనం పవర్

తెలుగు దినపత్రిక

# ప్రతిభ పురస్కారాలను సద్వినియోగం చేసుకోండి

పెద్దబుద్దుల సతీష్ సాగర్

ప్రతిభ పురస్కారాల నిర్వహణలో సగర యువత అధికంగా పాల్గొని దిగ్విజయం చేయాలి- ఉప్పరి మహేందర్ సాగర్

వాస్తవం : కుత్బుల్లాపూర్ టౌన్



తెలంగాణ సగర సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే రాష్ట్ర స్థాయి సగర విద్యార్థుల ప్రతిభ పురస్కారాల మహోత్సవం ఈ నెల 29వ తేదీన, హైదరాబాద్ లోని రవీంద్రభారతి ప్రాంగణంలో నిర్వహించినట్లు తెలంగాణ సగర సంఘం ఉపాధ్యక్షులు పెద్దబుద్దుల సతీష్ సాగర్ , రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి ఉప్పరి మహేందర్ సాగర్ సోమవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సగర సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి ప్రతిభ పురస్కారాల మహోత్సవానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాలవిద్యార్థులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. సగర విద్యార్థులను విద్యారంగంలో ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం తెలంగాణ సగర సంఘం ఆధ్వర్యంలో ఈ పురస్కారాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పదవ తరగతి మొదలుకుని ఇంటర్, డిప్లొమా, డిగ్రీ, బి. టెక్, యం.టెక్, బి.కాం, బి.ఎస్.సి, యం.బి.బి.ఎస్, యం.డి, పి.జి, పి.హెచ్.డి ఇలా అనేక స్థాయిలో ఉత్తీర్ణులై మెరుగైన ప్రతిభ కనబర్చిన విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. విద్యార్థులకు ఆయా కోర్సులలో వచ్చిన మార్కులు లేదా గ్రేడును బట్టి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అలాగే సాంస్కృతిక, సాహిత్య, క్రీడా తదితర అంశాల్లో రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో పాల్గొని ప్రతిభ కనబరిచిన వారు కూడా ఈ పురస్కారాలకు అర్హులు అని వారు తెలిపారు. ఇంకా ఇతర ఎలాంటి సందేహాలున్నా 9014868433 ఈ ఫోన్ నంబర్ ద్వారా ఫోన్ కాల్ లేదా వాట్సప్ ద్వారా సంప్రదించవచ్చు అన్నారు.

## ఎంబిబిఎస్‌లో సీటు సాధించిన విద్యార్థినికి ఘన సన్మానం

పట్టు సడలకుండా సీటు సాధించడం గర్వకారణం వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం



వాస్తవం: వేములవాడ

వేములవాడ మున్సిపల్ విలీన గ్రామమైన శాత్రాజు పల్లి గ్రామానికి చెందిన లింగాల శంకర్ మొదటి కూతురు ఉనిక్యా తన అంకితభావంతో మూడోసారి ఎంబిబిఎస్‌లో సీటు సాధించడంతో తమ ఊరికే గర్వకారణమని,పట్టు సడలకుండా తన లక్ష్యాన్ని చేరుకోవడం అభినందనీయమని వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం అన్నారు. ఈ సందర్భంగా ఉనిక్యాను గ్రామస్తులు అందరం కలిసి సోమవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 1, 2 వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నల్ల సతీష్ రెడ్డి,గుడిసె అనిల్ కుమార్,అయిత వెంకటేష్, విక్కుర్తి సాయిబాబ,గుడిసె క్రాంతి,గుడిసె రమేష్, లింగాల మనోజ్,తదితరులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# రుద్రంగి మండలంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

వాస్తవం : రుద్రంగి



రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యం, ఎక్కువ ధర ఇస్తామని నమ్మబలికే దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి అన్నారు. మానాల రైతు వేదిక వద్ద ఫ్యాక్స్ చైర్మన్ ఏలేటి చిన్న రెడ్డి తో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ చేలకల తిరుపతి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమ్ముల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని అన్నారు.రైతు బంధు,రైతు బీమా,ఇంది రమ్మ ఆత్మీయ భరోసా,కౌలు రైతులకు భరోసా వంటి పథకాలు దేశంలో మరెక్కడా లేవని,రైతులకు ఇబ్బంది కలగకుండా నేటి నుండే కొనుగోలు కేంద్రాల్ని ప్రారంభించామని,రైతులు వరి ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులు కల్లాల వద్దనే ధాన్యాన్ని ఎండబెట్టుకొని తేమ శాతం 17 దాటకుండా చూసుకోవాలని, ధాన్యం కొనుగోలులో తూనికల తారుమారు, రేట్ల విషయంలో అవకతవకలు జరుగుతే వెంటనే వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకువస్తే స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మానాల మోహన్ రెడ్డి సహకారంతో పరిష్కరిస్తామని అన్నారు. గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు మహిళా సంఘాలు,ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేశామని వివరించారు. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చేలకల తిరుపతి, మానాల ఫాక్స్ చైర్మన్ ఏలేటి చిన్నారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుంజలపతి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమ్ముల రవీందర్ రెడ్డి,ఫ్యాక్స్ డైరెక్టర్లు జక్కు లింగన్న,జూల భూమన్న,బానోత్ గంగాధర్,మాజీ వైస్ చైర్మన్ పిసరి భూమన్న,నాయకులు జక్కు మోహన్,జక్కు వంశీ,జక్కులల?

## హోమ్ గార్డ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

పోలీసు శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుంది రాజన్న సిరిసిల్ల జిల్లాఎస్పీ మహేష్ బి గితే



వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లాలో హోమ్ గార్డ్‌గా విధులు నిర్వహిస్తు అనారోగ్యంతో మరణించిన సుధాకర్ కుటుంబ సభ్యులకు సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో హోమ్ గార్డ్ వెల్ఫేర్ ఫండ్ నుండి రూ.15,000 ఆర్థిక సహాయం జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే అందజేశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ...పోలీసు శాఖ ఎల్లప్పుడు తమ సిబ్బంది, వారి కుటుంబాలకు అండగా ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ యాదగిరి,సుధాకర్‌కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పైప్‌లైన్ రోడ్డుపై స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణం ఎప్పుడు

వాస్తవం : కుత్బుల్లాపూర్ టౌన్




కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో సుచిత్ర నుండి షాపూర్ నగర్ వరకు వెళ్లే ప్రధాన రోడ్డులో ఫాక్ సాగర్ నాలాపై కేవలం 10 అడుగుల రోడ్ మాత్రమే ఉండటం వల్ల ప్రతిరోజూ వందలాది వాహనదారులు తీవ్ర ట్రాఫిక్ సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై పలుమార్లు ప్రజలు ఆందోళన వ్యక్తం చేసినా, ఇప్పటివరకు ఎలాంటి శాశ్వత పరిష్కారం లభించలేదు. 2022లో ఎస్ఆర్డీపీ ప్రాజెక్టు కింద రూ.56 కోట్ల నిధులు ఈ ప్రాంతానికి మంజూరయ్యాయని సంబంధిత జీవోలో స్పష్టంగా పేర్కొనబడింది. అయితే ఇప్పటికీ పనులు ప్రారంభం కాలేదు. ఈ నేపథ్యంలో పులి బలరాం ఆకుల సతీష్ నాయకత్వంలో స్థానిక ప్రజలు కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమిషనర్ నరసింహకి ఫిర్యాదు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "కుత్బుల్లాపూర్ ప్రజలు దశాబ్దాలుగా ట్రాఫిక్ కష్టాలతో సతమతమవుతున్నారు. మూడు సార్లు హ్యాట్రిక్‌గా గెలిచిన టీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద 2022లో ఎస్ఆర్డీపీ కింద రూ. 56 కోట్ల నిధులు మంజూరయినట్లు చెప్పుకొని ప్రజలతో ప్రచారం చేసినా,ఈరోజు వరకు ఒక్క పనీ ప్రారంభం కాలేదు. ప్రజలతో మోసం చేసిన ఈ ఎమ్మెల్యేకి రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని" అన్నారు. వెంటనే ఎస్ఆర్డీపీ,జీహెచ్ఎంసీ అధికారులు స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణ పనులు ప్రారంభించకపోతే మున్సిపల్ ఆఫీస్ ముందు భారీ ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నల్ల జై శంకర్ గౌడ్,అరుణ్ రావు, జగదీష్ గుప్తా,దయాకర్,రామకృష్ణ,సతీష్ పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ బాధిత కుటుంబాలను పరామర్శ



కాటారం : వాస్తవం

కాటారం మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ మండలంలోని వీరాపూర్ గ్రామంలో అనారోగ్యంతో మరణించిన వేసగంటి బుచ్చి రెడ్డి కుటుంబాన్ని,అలాగే ఓడిపిలవంచ గ్రామంలో పిడుగుపాటు కారణంగా మృతి చెందిన ఇసునం లక్ష్మి కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు ఆర్థిక,నైతిక మద్దతు అందించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జోడు శ్రీనివాస్,రామిల్ల కిరణ్,తొటా జనార్దన్,పూర వెంకటేశ్వరరావు,సంతకాని సడవలి, ఎితొంబర్ల రమణ,మానెం రాజబాబు,చీమల వంశీ, నరివెద్ది శీను,గుండ్లపల్లి అశోక్,శ్యాం సుందర్,శశిధర్, సురేందర్,రవి, రమేష్,నరేందర్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు

ఎమ్మెల్యే మందుల సామేలు

వాస్తవం : అడ్డగూడూరు



రైతులు పండించిన ప్రతి గింజను తెలంగాణ ప్రజాప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. అడ్డగూడూరు మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే సామేలు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు. 17 శాతం తేమ ఉండేలా చూసుకోవాలన్నారు. బాగా ఆరబెట్టి తాలు,మట్టి లేకుండా ఉండే విధంగా చూడాలన్నారు. తూకం వేసి ఆన్‌లైన్ లో అప్‌లోడ్ కాగానే 24 గంటల్లో రైతు ఖాతాల్లో డబ్బులు జమచేస్తారని తెలిపారు. ఎ గ్రేడ్ మద్దతు ధర 2389 రూపాయలు, సాధారణ రకం 2369రూపాయలు,సన్నరకం ధాన్యంకు అదనంగా బోనస్ 500 రూపాయలు ఇస్తారని అవుతాయన్నారు. ఐకేపీ నిర్వాహకులు రైతులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడి నాగిరెడ్డి, డిటి నరసింహారావు,మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల,వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి,డైరెక్టర్ విద్యాసాగర్,ఏపీఎం కళావతి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జోజి,డిసిసి ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి,చిరంజీవి,సైదులు,కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షులు సోమిరెడ్డి,సీనియర్ నాయకులు రవీందర్ రావు,కడారి రమేష్,చిత్తలూరు రవీందర్,బాలెంల సురేష్,బీరుమల్లు,వివోఏ వీరలక్ష్మి,సీసీలు ప్రసాద్,యాదయ్య,కాంగ్రెస్ నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# డైనోసర్ కాలం నాటి లక్షల ఏళ్ల చరిత్రకు సాక్షాలు ఏనుగు దంతాలు

వాస్తవం :ఎన్ టీ పీ సీ మేడిపల్లి సెంటర్



భూమిపై అన్ని ప్రాణులకు సమాన హక్కులు ఉంటాయి. కానీ, మనిషి స్వార్థం కారణంగా చాలా వన్య ప్రాణి జాతుల చర జీవులు అంతరించిపోతున్నాయి. వాతావరణ మార్పులు, వేట, తాము నివసించే ప్రాంతంలోకి మనుషులు చొచ్చుకురావడం వంటి కారణాల వల్ల అరుదైన జాతులు అంతరించిపోతున్నాయి.అయితే పెద్దపల్లి జిల్లా రామగుండం ఏరియా-1 మేడిపల్లి ఓ సీ 4 సింగరేణి ఉపరితల గని తవ్వకాల్లో భాగంగా 110 లక్షల సంవత్సరాల క్రితం నాటి స్టెగోడాన్ జాతి ఏనుగు దవడ, దంతాలు ఎముకలు లభ్యమయ్యాయి. సాధారణంగా ఇప్పటి ఏనుగు దంతాలు రెండు మూడు అడుగుల పొడవు ఉంటుండగా నాటి ఏనుగు దంతాలు 12 అడుగుల పొడవు ఉండేవని ఏనుగు 13 అడుగుల ఎత్తు 12.5 టన్నుల బరువు ఉండేదని శాస్త్రానులు తెలిపారు. ప్రపంచంలో నాలుగైదు ప్రదేశాల్లో మాత్రమే ఈ అవశేషాలు లభించాయి ఈ అవశేషాలు మేడిపల్లి నేలలో నిక్షిప్తమైన లక్షల ఏళ్ల చరిత్రకు సాక్షంగా నిలిచాయి.హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన సింగరేణి పెవిలియన్ బి.ఎం. బిర్లా విజ్ఞాన కేంద్రంలో మేడిపల్లి లో దొరికిన స్టెగోడాన్ ఏనుగు అవశేషాలు పురాతన డైనోసార్ కాలానికి చెందిన శిలజా కలపను ప్రదర్శించారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఎం హరిత

ప్రజావాణికి 81 దరఖాస్తులు

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)



ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఎం హరిత ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు.జిల్లాసమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి కలెక్టర్ ఎం హరిత దరఖాస్తులు స్వీకరించారు.అనంతరం ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు ప్రజావాణికి మొత్తం 81 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ శాఖకు 48, పంచాయితీ రాజ్ శాఖకు 11,ఎస్పీ కార్యాలయానికి 5,ఉపాధి కల్పనాశాఖకు 4,సిరిసిల్ల మున్సిపాలిటీ, విద్యా శాఖకు 3 చొప్పున, పౌరసరఫరాలు, మత్స్య, వైద్యారోగ్య, రవాణా,సంక్షేమ,వేములవాడ మున్సిపాలిటీ,జిల్లా పరిషత్ కు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్ డీఓ శేషాద్రి,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్యసిద్ధి హనుమాన్ ఆలయ వార్షికోత్సవం

స్వామివారికి మన్యుసూక్తాభిషేకాలు

గణపతి మన్యు సూక్త హోమం

వాస్తవం : గజ్వేల్



గజ్వేల్ పాండవుల చెరువు కట్టపై శ్రీ కార్యసిద్ధి ఆంజనేయ స్వామి దేవాలయంలో ద్వితీయ వార్షికోత్సవ ఉత్సవాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.వేద పండితులు చాలా నంద బాల శర్మ వైదిక నిర్వహణలో ప్రధాన అర్చకులు విఠాల సాయికృష్ణ శర్మ,వేద పండితులు చంద్రశేఖర శర్మ,గోపి శర్మ, శరత్ శర్మ వేద బ్రాహ్మణులచే గణపతి మిఠాలపూజ,స్వస్తివాచనము,దేవత ఆహ్వానం,ఆంజనేయస్వామికి మన్యు సూక్త అభిషేకాలు,గణపతి,ఆంజనేయ మూల మంత్ర,మన్యుసూక్త హోమం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గుంటక బిక్షపతి,మామిడి రాములు,దుబగుంట రుక్మయ్య, జనార్దన్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,అయిల వేణు,నేత నాగరాజు,గంగిశెట్టి కృష్ణ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నిజాయితీని చాటుకున్న ఆటో డ్రైవర్



వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ

పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లికి చెందిన పర్లేళ్ల లక్ష్మి తన పని నిమిత్తం రంగంపల్లి నుండి ఆటోలో జెండా చౌరస్తా కు వెళ్లిన క్రమంలో ఆమె ఆటోలో తన చేతి సంచిని మర్చిపోవడం జరిగినది.అతర్వాత ఆటో డ్రైవర్ కుంభాల ప్రభుదేవా తన ఆటోలో ప్రయాణికులు మర్చిపోయిన చేతి సంచిని పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి సమాచారం ఇవ్వగా ఎస్ఐ అట్టి ప్రయాణికురాలను గుర్తించి ఆటో డ్రైవర్ ద్వారా చేతి సంచిని ఆమెకు ఇప్పించడం జరిగింది. అట్టి సంచిలో తన 17 వేల రూపాయలు యధావిధిగా ఉన్నవని ఆమె తెలపగా,నిజాయితీ ని చాటుకున్న ఆటో డ్రైవర్ ప్రభుదేవను ఎస్సై లక్ష్మణ్ రావు అభినందించడం జరిగినది.

జడ్పీ కాంప్లెక్స్ నిర్మాణ పనులను పరిశీలించిన

# జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ

త్వరితగతిన ఆరు నెలలోగా జడ్పీ కాంప్లెక్స్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపెల్లి తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్మాణం అవుతున్న జడ్పీ కాంప్లెక్స్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జడ్పీ కాంప్లెక్స్ నిర్మాణ పనులు నాణ్యతతో జరగాలని,నిర్దేశిత గడువు ఆరు నెలలోగా నిర్మాణ పనులు పూర్తి కావాలని అన్నారు.జెడ్పీ కాంప్లెక్స్ నిర్మాణ పనులను ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నాణ్యతలో రాజీ లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జడ్పీ సీఈఓ నరేందర్, ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు,తహసీల్దార్ రాజయ్య,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి



వాస్తవం : అడ్డగూడూరు

ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి చెందిన ఘటన సోమవారం మండల పరిధిలోని రేపాకడి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రైతు అండెం నర్సిరెడ్డికి చెందిన పాడి గేదె మేత కోసం గ్రామ శివారులోకి వెళ్లింది. మేత మేస్తూ ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్ వైర్‌కు తగిలి విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. రూ.90 వేల విలువైన గేదె మృతి చెందిందని రైతు బోరున విలపించాడు. ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ను అధికారులు తొలగించి,ప్రభుత్వం తనకు నష్ట పరిహారం చెల్లించాలని బాధిత రైతు కోరారు.

# బీసీ బిల్లుపై కపట ప్రేమ చూపిస్తున్న కేంద్రమంత్రి

కిషన్ రెడ్డి
బీసీ బిడ్డ బండి సంజయ్
స్పందించకపోవడం దురదృష్టకరం
బిల్లు అమలు చేసే వరకు కాంగ్రెస్
బిజెపి పార్టీలకు సమదూరం పాటిస్తాం
బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ సుప్రీం
కోర్టుకు వెళ్లడం శుభపరిణామం
స్పెషల్ లీవ్ పిటిషన్ వేయడం బీసీల్లో
మనోధైర్యం పెంచుతుంది
జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొట్టాల
యాదగిరి ముదిరాజ్

వాస్తవం : గజ్వేల్

బీసీ రిజర్వేషన్ బిల్లు పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కపట ప్రేమ చూపిస్తుండగా, బీసీ బిడ్డ బండి సంజయ్ స్పం దించకపోవడం దురదృష్టకరమని జాగృతి రాష్ట్ర ఉపా ధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ విమర్శించారు. సోమవారం వర్గల్ మండలం గౌరారం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలను స్వాగతిస్తూనే గవర్నర్ రాష్ట్రపతి వద్ద పెండింగ్లో ఉన్న ఈ బిల్లుల ఆమోదానికి ఒత్తిడి పెంచకపోవడం సిగ్గుచేటని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేయడం శుభ పరిణామని, బీసీ బిల్లు ను అడ్డుకుంటున్న ఆయా పార్టీలు చౌకబారు విమర్శలు మాని బిల్లుకు కలిసికట్టుగా ముందుకు సాగాలనిఆకాంక్షించారు. బీసీ బిల్లు అమలుపై అన్ని వర్గాలను ఐక్యం చేస్తూ జాగృతి రాజీలేని పోరాటం చేస్తుండగా,అడ్డు కుంటున్న రాజకీయ శక్తులకు తగినబుద్ధి చెప్తామని హెచ్చరించారు.ముఖ్యంగా హైకోర్టు నిర్ణయం బీసీలను బాధించినప్పటికీ సుప్రీంకోర్టులో న్యాయం జరుగుతుం దని విశ్వసిస్తున్నట్లు తెలిపారు.60 శాతం జనాభా ఉన్న రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్ సాధన లక్ష్యంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని, 42 శాతం రిజర్వేషన్ అంశంపై అన్ని పార్టీలు సంపూర్ణ మద్దతు ప్రకటించి అందుకు కట్టుబడి ఉండాలని స్పష్టం చేశారు.అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, ఉద్యోగ నియా మకాల్లో ఇబ్బంది లేని అంశాన్ని దృష్టిలో పెట్టుకొని 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. పార్టీల చర్యలను బలహీన వర్గాలు, బిసి సంఘాలు గమనిస్తుండగా, రాష్ట్రం నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న ఇద్దరు కేంద్ర మంత్రులు చేతులెత్తేయడం తగదని నిలదీశారు.



# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 27 ఫిర్యాదులు స్వీకరణబి
రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బిగితే

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్. బిగితేతెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 27 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ లఅధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ.....ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా



ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని తెలిపారు.

# ఆధార్ క్యాంపు లను సద్వినియోగం చేసుకోండి

చందుర్తి మండల విద్యాధికారి వినయ్ కుమార్
నేటి నుండి చందుర్తి లో ప్రారంభం

వాస్తవం: చందుర్తి

చందుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక ఆధార్ క్యాంపు ను మండలంలోని అన్ని గ్రామాల విద్యార్థిని విద్యార్థులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి వినయ్ కుమార్ కోరారు. మంగళవారం నుండి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ క్యాంపులో ఆధార్ డాక్యుమెంట్ అప్డేట్ చేయడం, నూతన ఆధార్ కార్డు నమోదు, ఆధార్ కార్డులో పేరు మార్పుట, వేలిముద్రలు మార్చటం, మొబైల్ నెంబర్ మార్పుట, అడ్రస్ మార్పుట, పుట్టిన తేది మార్పుట, ఆధార్ నెంబర్ కు ఫోన్ నెంబర్ లింక్ చేయడం, ఆధార్ కార్డు కు పాన్ కార్డు, ఓటర్ గుర్తింపు కార్డు అనుసంధానం చేయుట వంటి అన్ని అవకాశాలు ఉన్నాయని ప్రకటించారు.ఈ ఆధార్ క్యాంపు మండలంలోని సనుగుల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో ఇప్పటికే ఒకటి కొనసాగుతుందని,మంగళవారం నుండి చందుర్తి ప్రాథమిక పాఠశాలలో మరో క్యాంపు మొదలవుతుందని తెలిపారు.మండలం లోని అన్ని పాఠశాలల్లో చదువుతున్న



విద్యార్థినివిద్యార్థుల బయోమెట్రిక్ అప్డేట్ చేసుకునేందుకు, ఆధార్ కార్డు లేని విద్యార్థులకు కొత్త ఆధార్ కార్డు తీసుకునేందుకు ఇదొక మంచి అవకాశమని,ఈ అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు,తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ క్యాంపు లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రమాదకరంగా ఉన్న పట్టించుకోరా!

కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వాహనదారులకు శాపం.



వాస్తవం : ఆత్మకూరు

ఆత్మకూర్ : ఆత్మకూరులో 163జాతీయ రహదారి ప్రమాదకరంగా మారిన పట్టించుకోరా అని వాహన దారులు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల విస్తారంగా కురుస్తున్న వర్షాలకు జాతీయ రహదారి దెబ్బతిని గుంతల మయంగా మారి రహదారిపైప్రయాణించే వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. సంబంధిత కాంట్రాక్టర్ గుంతలు పూడ్చకుండా వదలడంతో ద్విచక్ర వాహనదారులు నరకం అనుభవిస్తున్నారు.నిత్యం ఏదో ఒకచోట ప్రమాదానికి గురవుతూనే ఉన్నారు, దీనికి తోడు రాత్రిపూట స్ట్రీట్ లైట్లు వెలుగకపోవడం వాహన దారులకు శాపంగా మారింది.జాతీయ రహదారి పైన ప్రయాణికుల సమస్యలు పట్టించుకోవడంలేదని విమర్శలు వస్తున్నాయి, ఇప్పటికైనా సంబంధిత అధికారులు కాంట్రాక్టర్ గుంతలు పూర్తి వాహనదారులు క్షేమంగా ప్రయాణించేలా చర్యలు తీసుకోవాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.

# ఎల్ మడుగులో వ్యక్తి గల్లంతు

ఆచూకి కోసం గాలింపు చర్యలు



వాస్తవం : మంథని

గోదావరి నదిలోని ఎల్ మడుగు లో వ్యక్తి గల్లాంతైన సంఘటన మంథనిలో చోటుచేసుకుంది.స్థానికుల వివరాల ప్రకారం మంథని మండలం కాన్సాయిపేట గ్రామానికి చెందిన ఓ రైతు తన పొలానికి చెందిన మోటర్ చెడిపోవడంతో బయటకు తీయడానికి ఇద్దరు వ్యక్తుల సహాయం కోరాడు.ఈ క్రమంలో ఓ వ్యక్తి నీటిలో జారీ గల్లంతయినట్లు సమాచారం.ఎల్ మడుగులో ఎక్కువ మొసల్లు తిరుగుతుండడంతో మొసల్లు తీసుకెళ్లి ఉంటాయని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.వ్యక్తి ఆచూకీ కోసం పోలీసులతో పాటు ఫైర్ సిబ్బంది సంబంధిత అధికారులు గాలింపు చర్యలు చేపడుతున్నారు.దీనికి సంబంధించిన పూర్తి సమాచారం తెలియవలసి ఉంది.

రోడ్డు కిరువైపుల చెట్లను తొలగించాలని వినతి

# తహ సిల్దార్కు మెమోరండం



వాస్తవం : ఆందోల్

అందోల్ మండల పరిధిలోని అన్నా సాగర చెరువు కట్టమీద ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని అం దోల్ తాసిల్దార్ కు బిజెపి నాయకులు వినతిపత్రం స మర్పించారు.మండలంలోని అన్నాసాగర్ చెరువు కట్ట పైన అన్నా సాగర్ నుంచి దానపల్లి శివారు వరకు గ ల చెరువు కట్టపై అనేకమైన పిచ్చి మొక్కలు రోడ్డు కిరువైపులా పెరిగాయని ఫలితంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని ఎవరు పట్టించుకోవడం లేదని అందుకే సంబంధిత అధికారులు పట్టించుకోని పిచ్చి మొక్క తొలగించాలని బిజెపి పార్టీ మాజీ మండ లాధ్యక్షులు శివ చందర్ ఆధ్వర్యంలో అందోల్ ప్రజా వాణిలో వారు తాసిల్దార్ మధుకర్ రెడ్డి కి వినతిపత్రం సమర్పించారు.

### సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆర్ టీ ఐ -2005

# తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా కాశీ సతీష్ కుమార్

వాస్తవం : మంచిర్యాల

హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి లో ఆదివారం 12-10-2025 ఆదివారం సాయంత్రం సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యం లో వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు అయినా డాక్టర్ చంటి ముదిరాజ్,రాష్ట్ర అధ్య క్షులు అయినా సూర స్రవంతి ఆధ్వర్యంలో జరిగిన ఆవి ర్భావ దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు ని ర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమానికి అన్ని జిల్లాల నుండి ప్రజలు తరలి వచ్చారు, మంచిర్యాల జిల్లా కు బెల్లంపల్లి పట్టణానికి చెందిన కాశీ సతీష్ కుమార్ ని రాష్ట్ర అధికార ప్రతినిధి గా ఎన్నుకోవడం జరిగింది. అ తను చేస్తున్న సేవలను గుర్తించి అతనికి ఈ పదవి ఇ వ్వడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన రిటైడ్ జడ్జి అయినా నేరెళ్ల మల్యాద్రి,సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ భూపాల్,సీనియర్ హైకోర్ట్ న్యాయవాది నర్సింహరావు, చేతుల మీద సతీష్ కుమార్‌కి శాలువాతో సత్కరించి మెమెంటోను అందించి ఈ పదవి ని ఇవ్వడం జరిగింది,,ఈ కార్యక్రమంలో కా



శీ సతీష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రం లో ఉన్నా ప్రతి గ్రామం న కు సమాచార హక్కు చట్టం గురించి అవా గాహన కల్పించాలని ప్రతి గ్రామం లో అవగాహన సధ స్సు లు పెట్టాలని,ప్రజల సమస్యల కోసం పని చేస్తాను అని,రాష్ట్రం లో జరుగుతున్న అవినీతి ని నిర్మూలిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి లు గా జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లపు వెంకటేశం, జా తీయ ఉపాధ్యక్షులు గోపినాధన్ కట్టేకోలా,సినీ నటుడు రాజ్ కిరణ్,రాష్ట్ర కార్యదర్శి కండె సాగర్,ఉమ్మడి ఆదిలా బాద్ ఇంచార్జ్ మల్లపు రాజు ప్రకాష్ పటేల్,మంచిర్యాల జిల్లా ఇంచార్జ్ బెంజిమెన్ తదితరులు పాల్గొన్నారు,

# భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా రాజన్న ఆలయ అభివృద్ధి

**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**భీమేశ్వర ఆలయంలో ఏర్పాట్లను ఆలయ ఈవోతో కలిసి పరిశీలించిన ప్రభుత్వ విప్**

వాస్తవం : వేములవాడ

రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణలో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా భీమేశ్వర ఆలయంలో ఏర్పాట్లు పూర్తి చే స్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.. సోమవారం భీమేశ్వర ఆలయంలో తుది దశకు చేరిన ఏర్పాట్లను ఆలయ అధికారులతో క లిసి పరిశీలించారు..వారు మాట్లాడుతూ... రాజన్న ఆల యం అభివృద్ధి విస్తరణ చేపడుతున్న నేపథ్యంలో భక్తుల కు స్వామి వారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు తలె త్తకుండా వీలుగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపా రు..రాష్ట్ర ప్రభుత్వం రాజన్న ఆలయ భక్తుల వసతులపై ప్రత్యేక దృష్టి సారించి రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చే స్తుందన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల దృష్ట్యా 150 కోట్లతో రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేపడుతు న్నామని అన్నారు. ఇప్పటికే వేములవాడ పట్టణంలో రోడ్డు వెడల్పు పనులు సాగుతున్నయని తెలిపారు. విస్త రణ సమయంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా అ తి ప్రాచీనమైన అత్యంత విశిష్టత కలిగిన భీమేశ్వర ఆల యంలో భక్తుల దర్శనాలు ఆర్జిత సేవలను ఇప్పటికే ప్రా





రంభం చేసుకోవడం జరిగిందన్నారు.రాజన్న ఆలయం బంద్ అనేది ఆ వాస్తవమని ప్రతినిత్యం రాజన్నా లయంలో స్వామివారికి నిత్య పూజలు ఏకాంతంగా జ రుగుతాయన్నారు.రాజన్న ఆలయంలో పనులు జరిగే క్ర మంలో భీమేశ్వరాలయంలో ప్రత్యేకంగా దర్శనాలను ఏ ర్పాటు చేసినట్లు తెలిపారు.భక్తుల విశ్వాసానికి అనుగు ణంగా పనిచేస్తాం అన్నారు..వారి వెంట ఈవో రమాదే వి ఈఈ రాజేష్ డిఈ రఘునందన్ ఏ ఈ ఓ బ్రాహ్మణ గారి శ్రీనివాస్, ఉమేష్ శర్మ ఆలయ ఇన్చార్జి స్థానాచారి నమిలికొండ ఉమేష్ శర్మ తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు

వాస్తవం : వేములవాడ

రాజన్న ఆలయ అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొ మ్మను బీజేపీ దహనం చేయడం పై వేములవాడ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండిపడ్డారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. వే ములవాడ రాజన్న ఆలయంపై రాజకీయం చేయవద్దు. ఆలయ అభివృద్ధిని అడ్డుకోవద్దని అడ్డుకుంటే చరిత్ర లో మిగిలిపోతారని బీజేపీ నాయకులకు కాంగ్రెస్ నాయకుల హెచ్చరించారు. ఆల యాన్ని రాజకీయ వేదికగా మార్చవద్దు రాజన్న ఆలయాన్ని అభి వృద్ధి చేస్తే ఎందుకు బీజేపీ నాయకులు తట్టుకుంటలేరు.అభివృద్ధి పనులు జరుగుతున్న సమయంలో భక్తులకు దర్శనం ఎలా సా ధ్యం. ఎవరు అడ్డుపడిన ఆలయ అభివృద్ధి మాత్రం నిలిపే ప్రసక్తే లేదు . హిందూ ధర్మం అనే గొప్పగా చెప్పుకునే వారు హిందూ దేవాలయం అభివృద్ధి చెందితే వారికి బాధ ఏంది..? బీసీ నాయ కుడు రాజన్న ఆలయంను అభివృద్ధి చేస్తే మీకు నచ్చడం లేదా .పదేళ్లుగా బీజేపీ, బిఆర్ఎస్ రెండు ప్రభుత్వాలు రాజన్న గుడి నీ



ఎందుకు అభివృద్ధి చేయలేక పోయారు.మా ప్రభుత్వం మీకు మింగుడు పడడం లేదని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో కాం గ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

### ప్రమాదవశాత్తు చెరువులో

# మునిగి యువకుడు మృతి



వాస్తవం : జగదేవపూర్

చెరువులో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు నీటి మునిగి యువకుడు మృతి చెందిన సంఘటన జగదేవపూర్ మండలంలోని తిగుల్ గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది.గ్రామస్తులు, పోలీసుల కథనం ప్రకారం వి వరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన సర్దగాని రాజు (35) అనే యువకుడు గ్రామంలోనే టెంట్ హా స్ లో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు.కాగా సోమ వారం తన కులానికి చెందిన ఇద్దరి దశదినకర్మ కార్య క్రమానికి గ్రామంలోని మహాసముద్రం చెరువు కట్ట కు తలనీలాలు తీసుకోవడానికి వెళ్లారు. తలనీలాలు తీసుకుని స్నానం కోసం చెరువులోకి దిగిన రాజు ప్ర మాదవశాత్తు నీట మునిగారు.వెంటనే కుటుంబ సభ్యు లు నీట మునిగిన రాజును బయటకు తీయడంతో అ ప్పటికే మృతి చెందారు. విషయం తెలుసుకున్న పోలీ సులు సంఘటన చేరుకొని కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య రజిత, ఇద్దరు కూతు ర్లు విక్షిత హసీని,కొడుకు నితిన్ ఉన్నారు.

# భారీ వర్షానికి కూలిన ఇల్లు

**కుటుంబం సురక్షితం**



వాస్తవం : వలిగొండ

ఆదివారం నైట్ కురిసిన వర్షానికి మండలంలోని మల్లే పల్లి గ్రామంలో రాత్రి కురిసిన అకాల వర్షానికి పల్లెర్ల సహదేవ్ భార్య స్వాతి చిన్న పిల్లలతో నిద్రిస్తుండగా మధ్యరాత్రి భారీ వర్షం కురువగా ముందుగానే మేలు కోగా భార్య పిల్లలతో పక్క ఇంట్లోకి వెళ్లిన మరుక్షణ మే ఇల్లు కుప్ప కూలినది ఈ ప్రమాదం నుంచి ప్రాణా లతో బయటపడ్డారు ఇంటిని పంచాయతీ కార్యదర్శి తో ఎంపీడీవో జలంధర్ రెడ్డి సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



వలిగొండ : వాస్తవం

మండల పరిధిలోని రెడ్ల రేపాక గ్రామానికి చెందిన నోముల మురళి ఇటీవల అనారోగ్యంతో మృతిచెంద గా వారి కుటుంబానికి అదే గ్రామానికి చెందిన టిఆర్ ఎస్ పార్టీ యువ నాయకుడు బందారపు నవీన్ గౌడ్ (దాత), మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట నోముల వెంకటేష్,జువ్వగాని నరసిం హ,నోముల మల్లేష్, నోముల రాజమల్లు,నోముల వెం కటేష్,నోముల శ్రీశైలం,నోముల రాములు,మధు, శ్రీని వాస్, తదితరులు పాల్గొన్నారు

# జిల్లెల్లలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



వాస్తవం : తంగళ్ళపల్లి

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం నేరేళ్ల ప్యాక్స్ పరిధిలోని జిల్లెళ్ళ,నేరళ్ల,చిన్న లింగాపూర్‌గ్రామాల్లోని వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్యాక్స్ ఛైర్మెన్ కోడూరి భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు చేస్తామని వెల్లడించారు.నేరెళ్ల ప్రాథమిక వ్యవసాయ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించే వరి కొనుగోలు కేంద్రంలో రైతుల నుండి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని చైర్మన్ భాస్కర్ గౌడ్ వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఏవైనా ఇబ్బందులు కలిగితే తమ దృష్టికి తీసుకువస్తే ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని తెలిపారు. గత సంవత్సరం లాగే రైతులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్స్ అనిల్ రెడ్డి, రాజిరెడ్డి, గణేష్ గౌడ్, రవీందర్ రావు, నారాయణ గౌడ్, పొన్నాల కిషన్, ఏ ఎం సి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,నాయకులు లింగారెడ్డి, రవి,శ్రీనివాస్ గౌడ్,శోభా,ప్యాక్స్ సిబ్బంది రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలి



వాస్తవం : సైదాపూర్

పోషణ మాసోత్సవాలలో భాగంగా సైదాపూర్ మండలంలో వెన్కేపల్లి 1,2 అంగన్వాడి కేంద్రాలలో అంగన్వాడి సూపర్వైజర్ టి.స్వరూప ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం,అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ ను తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని అలాగే అంగన్వాడీ కేంద్రాలలో, ఇండ్లలో కిచెన్ గార్డెన్స్, పెరటి తోటలు పెంచాలని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ, త్రాగునీరు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకునేలా జాగ్రత్తలుతీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ రజిత,మంజుల,సులోచన,సమత,ఆయాలు లలిత, అనిత,బీఎస్సీ అగ్రికల్చర్ ట్రైనర్స్ పాల్గొన్నారు.

# రాజన్న ఆలయం పై రాజకీయం చేయొద్దు

ప్రజా పాలనకి పాలాభిషేకం

వాస్తవం : తంగళ్ళపల్లి

వేములవాడ రాజన్న ఆలయంపై రాజకీయం చేయవద్దని తంగళ్లపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు జలగం ప్రవీణ్ రాజకీయ పార్టీల నాయకులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం మండల కేంద్రంలో ప్రజా పాలన ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు.రాజన్న ఆలయ అభివృద్ధిని అడ్డుకోవద్దని అడ్డుకుంటే చరిత్ర హీనులుగా మిగిలిపోతారని బీజేపీ,నాయకులను ప్రవీణ్ హెచ్చరించారు.పదేళ్లుగా బీజేపీ,బిఆర్ఎస్ రెండు ప్రభుత్వాలు రాజన్న గుడిని ఎందుకు అభివృద్ధి చేయలేక పోయారని ప్రశ్నించారు. ఆగమ శాస్త్రం ప్రకారమే ఆలయ పునర్నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నారు.ఆలయాన్ని రాజకీయ వేదికగా మార్చవద్దని హితవు పలికారు.అభివృద్ధి పనులు జరుగుతున్న సమయంలో భక్తులకు దర్శనం ఎలా సాధ్యం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు




నేరెళ్ల నరసింగం గౌడ్,డైరెక్టర్స్,మండల కమిటీ నాయకులు,ప్రజా ప్రతినిధులు,గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# దివంగత నేత కామ్రేడ్ గుండా మల్లేష్ 5వ వర్ధంతి

నివాళులర్పించిన భారత కమ్యూనిస్టు పార్టీ బెల్లంపల్లి పట్టణ సమితి

వాస్తవం : మంచిర్యాల

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి అధ్యక్షతన సిపిఐ దివంగత నేత కామ్రేడ్ గుండా మల్లేష్ 5 వ వర్ధంతి జరుపుకోవడం జరిగినది, వారు మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ గుండా మల్లేష్ సామాన్య రైతు కుటుంబంలో పుట్టి భారత కమ్యూనిస్టు పార్టీలో అంచలంచెలుగా ఎదిగి నాలుగు సార్లు బెల్లంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గా బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలకు మరి ఆసిఫాబాద్ నియోజకవర్గ ప్రజలకు వారి యొక్క సేవలను అందించడం జరిగినది వారి ఐదో వర్ధంతి బెల్లంపల్లి పట్టణ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని వారున్నారు,ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ మంచిర్యాల జిల్లా కార్యదర్శి కామ్రేడ్ రాముడు లక్ష్మణ్ గుండా మల్లేష్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగినది, పట్టణ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వర్ధంతి సభలో వారు మాట్లాడుతూ 5వ వర్ధంతి జిల్లా వ్యాప్తంగా అన్ని పార్టీ కార్యాలయాల్లో జరుగుతున్నాయని గుండ మల్లేష్ నాటి నుండి తుదిశ్వాస వరకు బడుగు బలహీన పేద వర్గాల ప్రజల కోసం అలుపెరుగని పోరాటం చేశారని గుండా మల్లేష్ మన మధ్యలో లేకపోవడం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నే కాదు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కి తీరని లోటుగా ఏర్పడతా ఉన్నది, 1983,1985 1994, కొత్తగా ఏర్పడిన బెల్లంపల్లి నియోజకవర్గంలో ఒకసారి మొత్తంగా నాలుగు సార్లు ఎమ్మెల్యే గెలిచిన గుండా మల్లేష్ భూమిలేని వారికి భూమి ఇచ్చి ఇల్లు లేని వరకు ఇండ్లు పంచినారు ప్రస్తుత రోజుల్లో సర్పంచ్‌గా కౌన్సిలర్‌గా గెలిచిన వాళ్లే కోట్లకు పరిగెత్తుతుంటే నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గుండా మల్లేష్ అవినీతికి తావు లేకుండా నిస్వార్థంగా ప్రజా శ్రేయసుకు పాటుపడినటువంటి గుండా మల్లేష్‌ని ఆదర్శంగా తీసుకొని పార్టీ శ్రేణులు కూడా నిస్వార్థంగా ప్రజా ప్రయోజనాలపై పాటుపడాలని వారన్నారు, ఎఐటియుసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ మిట్టపల్లి వెంకట్ స్వామి మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా శ్రీకృష్ణ కమిటీ మన్మోహన్ సింగ్ సోనియాగాంధీ ముందు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను సిపిఐ పార్టీ శాసనసభ పక్ష నేతగా తెలంగాణ వాదాన్ని వినిపించి ఆనాడు రాష్ట్ర సాధనలో శక్తివంచనకు తావు లేకుండా పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగింది,భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజాసంఘాల నిర్మాణంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఎనలేని సేవలందించినటువంటి గుండా మల్లేష్ ఈరోజు మనలో లేవకపోవడం చాలా బాధాకరమని వారన్నారు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎక్కడ బుటకపు ఎన్కొంటర్లు జరిగినా అమరుల పార్థివ దేహాలను వారి యొక్క కుటుంబాలకు అప్పగించి అంతిమయాత్రలు పూర్తి అయ్యే వరకు అక్కడే ఉండేవారని,కార్మికుల కోసం కర్షకుల కోసం సంఘటిత అసంఘటిత కార్మికుల కోసం రాజీలేని పోరాటాలు చేశారని తెలంగాణ రైతంగ సాయుధ పోరాట అమరవీరుల ఆశ సాధనలో గుండా మల్లేష్ ఎనలేని సేవ చేశారని వారన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య మాట్లాడుతూ ఆనాటి నుండి భారత కమ్యూనిస్టు పార్టీ అగ్రనాయకత్వం, గుండ మల్లేష్ చేసినటువంటి పోరాటాలు గుర్తుతెచ్చుకొని మరి ఈనాటి ప్రస్తుత పరిస్థితులలో గుండా మల్లేష్ లేని లోటు కొట్టొచ్చినట్టు కనిపిస్తుందని వారన్నారు, ఈ కార్యక్రమంలో కామెర మల్లయ్య మాజీ ఎంపీపీ, బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, మహిళా సమాఖ్య సీనియర్ నాయకురాలు గుండా సరోజ, జిల్లా అధ్యక్షులు బొల్లం సోని,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్,పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్ బికేఎంయు జిల్లా కార్యదర్శి గుండా చంద్ర మాణిక్యం, డి హెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షులు డిఆర్ శ్రీధర్,జిల్లా కౌన్సిల్ సభ్యులు రత్నం రాజం,అంకుశం సీనియర్ నాయకుడు మూల శంకర్ గౌడ్,బెల్లంపల్లి పట్టణ కౌన్సిల్ సభ్యులు బండారి శంకర్,శనిగారపు రాజేందర్,స్వామి దాస్,రత్నం ఐలయ్య, ప్రభుదాస్, గుండ ప్రశాంత్ గుండా శంకర్,గోలేటి రాయలింగు, కే తిరుపతి, బియ్యాల పద్మ, బూర్ల సమ్మయ్య, లక్ష్మి కిరణ్ పాల్గొన్నారు.



# గత ప్రభుత్వం రాజన్న ఆలయాన్ని పట్టింపు లేదు

**ఆది శ్రీనివాస్ అభివృద్ధి చేస్తే ఓర్వలేక విమర్శనలు**

**వాస్తవం : వేములవాడ**



గత ప్రభుత్వ పాలకులు వేములవాడ రాజరాజేశ్వర స్వామిని పట్టించుకోలేరని, బీసీ బిడ్డ, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆలయ అభివృద్ధి చేస్తే ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు విమర్శిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ వేములవాడ అర్బన్ మండల అధ్యక్షులు పిల్లి కనకయ్య ఆరోపించారు.కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వంవేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులు ప్రారంభించడం పట్ల వేములవాడ నంది కమాన్ వద్ద సోమవారం ప్రభుత్వ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.నిన్న బిజెపి పార్టీ నేతలు రాజన్న ఆలయం ముందు ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కనుకయ్య వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాజన్న ఆలయ అభివృద్ధికి కృతనిశ్చయంతో పని చేస్తుందని, అభివృద్ధిని అడ్డుకోకుండా సలహాలు సూచనలు ఇస్తే ఖచ్చితంగా తమ నాయకుడు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిగణలోకి తీసుకుంటారని అన్నారు.రాజన్న అభివృద్ధిని స్వాగతించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల గ్రామ నాయకులు ఎర్రం రాజు, కత్తి కనకయ్య, విద్యాసాగర్, పండుగ ప్రదీప్, ప్రభాకర్ రెడ్డి, ఎర్రం ఆగయ్య వంగ పరుశురాములు, ఇటిక్యాల లింగయ్య, షేర్ల మల్లేశం, ఎర్రం సత్తయ్య, గాలిపల్లి స్వామి, ఆరెపల్లె రాజు, బోనాల రమేష్, వనపర్తి దేవరాజు, మారం రాములు, వంకాల భూమయ్య, దొబ్బల మల్లేశం, కుర్మ రవి, చంద్రగిరి సుదర్శన్, చంద్రయ్య, మధు, ముదం శ్రీనివాస్, పొన్నం ప్రశాంత్,కంది రాజిరెడ్డి,సందేల సతీష్,ఈర్నాల ఫణేష్, ఎర్రం దేవరాజు,చిట్ల మహేష్,తాడేం శ్రీనివాస్, బొమ్మ తిరుపతి వంకాల మహేష్,డాక్టర్ రమేష్,ఎంబేరి దేవరాజ్,కె రాజమల్లయ్య,సిహెచ్ రాయమల్లయ్య, శ్రీనివాస్, లింగంపెల్లి సింగరయ్య,కట్ట ఫణేష్, మద్దెల నవీన్,బొడ్డు అంజయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా

# విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బిగితే**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**



పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల స్మరణలో భాగంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా దేశం కోసం ప్రాణాలు అర్పించిన ధైర్యవంతులైన పోలీసు సిబ్బందిని స్మరించుకుంటు తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే సోమవారం ఓ ప్రకటన జారీ చేశారు.ఈ పోటీలు మూడు భాషల్లో తెలుగు, ఇంగ్లీష్,ఉర్దూ భాషల్లో6 వ తరగతి నుండి పీజీ వరకు ఉన్న విద్యార్థులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు తమ వ్యాసాలను అక్టోబర్ 28 వ తేదీ లోగా సమర్పించాలని,ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుంది.అంతే కాకుండా జిల్లా స్థాయిలో 1వ,2వ,3వ స్థానాల్లో విజేతలకు బహుమతులు ప్రదానంచేయబడతాయని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లా,రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచి బహుమతులు పొందాలని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే సూచించారు.

# పాసులను పంపిణీ చేసిన ఫిరోజ్ ఖాన్ వారితో పాటు కె.రాము

**వాస్తవం : జూబ్లీహిల్స్**



వచ్చేనెల( అక్టోబర్ 2025) 11 వ తారీకు జరిగే ఉప ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎ మ్మెల్యే అభ్యర్థి వి.నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగాయూ సుఫ్ గూడా డివిజన్ బూత్ కమిటీ సమావేశం జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసుఫ్ గూడా డివిజన్ పరిధిలో ని చెక్ పోస్ట్ వద్ద ఉన్న మహామూద్ ఫంక్షన్ హాల్లో మంగళవారం(14/10/ 2025) జరగనున్నది ఈ కార్యక్ర మానికి విశిష్ట అతిథులు,ఇన్చార్జి మంత్రులు, కార్పొరే షన్ చైర్మన్ లు, తో పాటు యూసుఫ్ గూడా డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ నాయకు లు,మహిళా నాయకురాళ్లు పాల్గొననున్నారు ఈ కార్యక్ర మానికి డివిజన్ ల నుంచి వచ్చే పోలింగ్ బూత్ కమిటీ నాయకులకు పాసుల ను పంపిణీ చేయాలని కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు యూసుఫ్ గూడా డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఫిరోజ్, వారితోపాటు డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కె.రాము,ఇద్దరు కలిసి సోమవారం వారి పరిధిలోని బూత్ కమిటీ నాయకులకు పాసులను పంపిణీ చేశారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190



### డిపార్ట్మెంటల్ స్థాయి హాకీ పోటీలను ప్రారంభించిన

# ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్



**వాస్తవం : రామగిరి**

రామగుండం -3,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్,గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగులకు హాకీ పోటీలను నిర్వహించారు.ఈ పోటీలను ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బిరుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగులకు వివిధ క్రీడలలో పోటీలను నిర్వహిస్తుందన్నారు.కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ,నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు.అంతేకాకుండా రీజినల్,కంపెనీ,కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి ఏరియా పేరు నిలబెట్టాలని కోరారు.కార్యక్రమంలో గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి,బెల్లం శ్రీనివాస్,డివైపిఎం వి.సునీల్ ప్రసాద్, గౌరవ కార్యదర్శి సాయిస్వరూప్,స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జవ్వాజి అంజయ్య తో పాటు ఇతర క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

### పుట్టినరోజు వేడుకలో చెట్లు నాటడం

## పర్యావరణానికి అంకితంగా గౌడ సత్తన్న కుటుంబం



**వాస్తవం : రామగిరి**

సింగరేణి ఉద్యోగి,పర్యావరణ ప్రేమికుడు గౌడ సత్తన్న కుమార్తె వైష్ణవి పుట్టినరోజును పురస్కరించుకొని ఆదివారం నాడు సింగరేణి సెంటనరీ కాలనీలోని మార్కెట్ ఏరియాలో చెట్లు నాటారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగిరి ఏఎస్ఐ వినోద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ తరహా సాంప్రదాయాలతో పుట్టినరోజులు జరుపుకోవడం యువతకు ఆదర్శంగా నిలుస్తుంది.ఒక్కొక్కరి చొరవతో పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుంది.ఒక చెట్టు నాటితే అది తర తరాలకు ప్రాణ వాయువునందిస్తుంది అని పేర్కొన్నారు.అనంతరం గౌడ సత్తన్న మాట్లాడుతూ పిల్లల పుట్టినరోజులు కేకుల కంటే ఇలా చెట్లు నాటడం వల్ల వారిలో సహజ ప్రేమ,ప్రకృతి పట్ల గౌరవం పెరుగుతుంది అన్నారు.ఆయన నేటి తరానికి పర్యావరణంపై చైతన్యం కలిగించాలనే ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం కుటుంబ సభ్యుల పుట్టినరోజుల సందర్భంగా చెట్లు నాటుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు,స్నేహితులు,సెంటనరీ కాలనీ నివాసితులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ పేరుతో ముస్లింలకు మద్దతు ఇవ్వడం తగదు

ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు నెల్లి శ్రీనివాస్



వాస్తవం : సైదాపూర్

బీసీ రిజర్వేషన్ పేరుతో ముస్లింలకు రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రయత్నిస్తున్న రాజకీయ పార్టీలపై సైదాపూర్ మండల బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు నెల్లి శ్రీనివాస్ తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలకు ఇప్పటికే మైనార్టీ హోదా కింద అనేక ప్రయోజనాలు ఉన్నాయని గుర్తు చేశారు. చరిత్రపరంగా ముస్లింలు భారతదేశాన్ని సుమారు 800 సంవత్సరాలు పాలించినప్పటికీ, తమను ఎప్పుడూ విపక్షంగా భావించలేదని అన్నారు. ముస్లింలు బీసీలు ఎలా అవుతారు? ఇది బీసీల కేటగిరీని క్రమబద్ధంగా బలహీనపరచే ప్రయత్నం అని ఆయన ప్రశ్నించారు. రాజకీయ లాభాల కోసం కొన్ని పార్టీలు రిజర్వేషన్ పేరుతో ముస్లింల తరపున నటిస్తున్నాయని ఆరోపించారు. ముస్లింలు ఇప్పటికే 27 శాతం రిజర్వేషన్‌లో భాగస్వామ్యం పొందుతుండగా,అదనంగా మైనార్టీ కేటగిరీ కింద 10 శాతం రిజర్వేషన్ కోసం ప్రయత్నించడం డ్రామాగా పేర్కొన్నారు. శ్రీనివాస్ అన్నారు. కొంతమంది బీసీ మేధావులు ఈ చర్చకు అసలు అర్థం లేకుండా మద్దతు ఇస్తున్నారు. ముస్లిం లు తెలివిని ప్రదర్శిస్తూ,శ్రద్ధగా బీసీ నాయకులను ముందుకు నెట్టి రిజర్వేషన్ కోసం నాటకం ఆడుతున్నారన్నారు.బీసీల హక్కులను కాపాడటానికి ప్రతి బీసీ నాయకులు, మేధావులు, యువకులు ఒకటిగా నిలబడదాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్ హక్కులు మన సమాజానికి సాధించిన అస్త్రం, దానిని ఏ రాజకీయ పార్టీకి అప్పగించే హక్కు ఎవరికీ లేదని నెల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



సి ఐ టీ యూ జిల్లా కమిటీ

వాస్తవం : వీర్నపల్లి

మండల కేంద్రంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్ యూనియన్ ఐదవ రాష్ట్ర మహాసభల పోస్టర్ ను సీఐటీయూ జిల్లా నాయకులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎల్లారెడ్డి,నాయకులు అరుణ్ కుమార్ మాట్లాడుతు 24,25 తేదీలో మహా సభలు మహబూబాబాద్ జిల్లాలో నిర్వహించ బడును,కావున ప్రతి గ్రామం నుంచి కార్మికులు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే గ్రామ పంచాయతి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.కార్మికులను చిన్న చూపు చూడటం సిగ్గు చేటనీ అన్నారు.ఎన్ని ప్రభుత్వాలు మారిన కార్మికుల సమస్యలు పరిష్కరించలేదు, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలీ, కనీస వేతనం నెలకు 21 ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుంటూకు నరేందర్, ఇసంపల్లి ఎల్లయ్య,నాగత నర్సయ్య,కన్నం శోభన్, కార్మికులు నర్సయ్య,శ్రీనివాస్,రాజయ్య,రాజవ్వ కార్మికులు ఉన్నారు.

# సింగరేణి కాలువ తవ్వకంతో పంట నష్టం

బాధిత రైతు ఉడుత అశోక్ ఆవేదన



వాస్తవం : రామగిరి

సింగరేణి కాలువ తవ్వకంతో ఒక రైతు పంటకునష్టం వాటిల్లింది.లద్నాపూర్ భూనిర్వాసితులకు రత్నాపూర్ గ్రామ శివారులో ఇంటి స్థలాలుఇచ్చారు.రాంనగర్, రత్నాపూర్ పాత ప్లాట్లు, పన్నూరు నుంచి వచ్చే వరద నీరు వెళ్లిపోవడానికి రత్నాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల వరకు భూసేకరణ చేశారు.ఇందులో నుంచి భారీ మట్టి కాలువ తవ్వించారు.సిమెంట్ కాలువ నిర్మించకపోవడంతో ఇటీవల కురిసిన వర్షాలకు అది కాస్తా కూలిపోతుంది.ఇదే క్రమంలో ఈ కాలువకు గండి పడి పక్కనే ఉన్న ఉడుత అశోక్ పొలంలోకి వరద నీరు మరలి పంట నష్టం జరిగింది.దీంతో ఆయన పంటకు నష్టం వాటిల్లింది. ఈ విషయంపై స్థానిక జీఎంకు ఆగస్టు నెలలో ఫిర్యాదు చేసినపట్టించుకోవడం లేదని రైతు ఉడుత అశోక్ ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే సింగరేణి అధికారులు స్పందించి రైతుకు జరిగిన పంట నష్టం పై విచారణ జరిపి రైతుకు నష్ట పరిహారం చెల్లించాలని రత్నాపూర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు డిమాండ్ చేశారు.

## కల్చరల్ సెక్రటరీగా డాక్టర్.మంద భాస్కర్ యాదవ్ నియామకం



వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ

ఆర్ ఆర్ గార్డెన్లో జరిగిన పెద్దపల్లి జిల్లా ఔషధ వర్తక సంఘం అధ్యక్ష కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం సందర్భంగాజిల్లా కల్చరల్ సెక్రటరీగా డాక్టర్.మంద భాస్కర్ యాదవ్ సహజ కవి సామాజిక రచయిత నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు మాదూరు వినోద్,ప్రధాన కార్యదర్శి రాజేంద్ర,కోశాధికారి పోలు సతీష్,జిల్లా కార్యవర్గ సభ్యులకు,కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్సారెస్పీ పేస్ 2 కాలువకు కామ్రేడ్ భీమ్ రెడ్డి నరసింహారెడ్డి పేరు పెట్టాలి

సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య

వాస్తవం : తిరుమలగిరి

తిరుమలగిరి మండల కేంద్రంలో సామాజిక అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య మాట్లాడుతూ ఎస్సారెస్పీ పేస్ 2 కాలువకి కామ్రేడ్ భీమ్ రెడ్డి నరసింహారెడ్డి పేరు ప్రకటించాలని డిమాండ్ చేసారు.ఆయన 1971 వ సంవత్సరం నుండి తుంగతుర్తి నియోజకవర్గం, ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రాంతానికి త్రాగు,సాగునీరు కోసం ఎస్సారెస్పీ ప్రాజెక్టు ద్వారా నీళ్ల తేవడమే తన జీవిత ఆశయంగా ఎన్నో పోరాటాలు నడిపినటువంటి గొప్ప పోరాట యోధుడు భీమ్ రెడ్డి నరసింహారెడ్డి అని గుర్తు చేసారు. ఎస్సారెస్పి కాలువకు ఆయన పేరు పెట్టడం ఆయనకే కాదు ఈ ప్రాంతానికే సముచిత గౌరవంగా ఉంటుందన్నారు. అదికాకుండా నిన్న జరిగిన దివంగత మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి సంతాప సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సారెస్పీ కాలువకు దామోదర్ రెడ్డి గారి పేరును ప్రకటించడం చాలా తీవ్ర మనోవేదనకు గురిచేసిందన్నారు. ఆ కాలువ ఇక్కడికి రావడానికి బి ఎన్ రెడ్డి చేసిన పోరాటం, ఇక్కడి ప్రజల ఉక్కు సంకల్పం, ఇక్కడ జరిగిన ఉద్యమాలపైన పూర్తి వివరాలు తెలుసుకొని మరొకసారి పునర్ సమీక్షించి ఎస్సారెస్పీ కాల్వకు బీఎన్ రెడ్డి పేరు పెట్టే విధంగా ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. దామోదర్ రెడ్డిని ముఖ్యమంత్రి గౌరవించడంలో అర్థం ఉంది అందుకు మా అఖిలపక్షం నాయకులందరం మద్దతిస్తున్నాం. కానీ దామోదర్ రెడ్డి బ్రతికి ఉన్నప్పుడు ఆయనే ఎస్సారెస్పి కాలువ కు బిఎన్ గారి పేరు ప్రకటించారని గుర్తు చేసారు. తుంగతుర్తి నియోజకవర్గం సాయిధరైతంగా పోరాటానికి,ప్రజాస్వామ్య పోరాటాలకు పుట్టిన గడ్డ అని ఇక్కడ ప్రజల మనోభావాలు తెలుసుకోకుండా పేరును ప్రకటించడం ఇబ్బందికరమైన విషయమన్నారు. ఇప్పటికైనా ఇట్టి విషయాన్ని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి శ్రీరామ్ సాగర్ కాల్వకు బీఎన్ రెడ్డి పేరు ప్రకటించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ డివిజన్ కార్యదర్శి ఎల్లంల యాదగిరి, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బూర్గుల ప్రభాకర్, ఎం సిపిఐయు తుంగతుర్తి నియోజకవర్గ కార్యదర్శి నలుగురి రమేష్,జై భారత్ బీసీ పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షులు దుస్సా రామ్మూర్తి, సిపిఎం పార్టీ తిరుమలగిరి మండల కమిటీ సభ్యులు వనం సోమన్న, సామాజిక ఉద్యమ నాయకులు చింతకింది సోమనారాయణ, కందుకూరు ప్రవీణ్, ఎండి ఖాసిం, పోరెళ్ల లక్ష్మయ్య పాల్గొన్నారు.



# మానవత్వం చాటుకున్న జిల్లా ఎస్పీ



## ప్రమాదంలో గాయడపడిన వ్యక్తి ని పోలీస్ వాహనంలో ఆసుపత్రికి తరలింపు

వాస్తవం : సిరిసిల్ల

సిరిసిల్ల పట్టణ పరిధిలోని బైపాస్‌లో ప్రమాదం గాయాలతో పడి ఉన్న వ్యక్తిని అటు వైపు వెళ్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బిగితే సోమవారం అట్టి వ్యక్తిని గమనించి తన వాహనాన్ని అపి పైలెట్ వాహనంలో హుటాహుటిన జిల్లా ఆసుపత్రికి సకాలంలో తరలించి మానవత్వం చాటుకున్నారు.ప్రాణాపాయ స్థితిలో గమనించిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే గమనించి తక్షణం వైద్యశాలకు తరలించడం విశేషం.


# మానవత్వం చాటుకున్న జిల్లా ఎస్పీ



## ప్రమాదంలో గాయడపడిన వ్యక్తి ని పోలీస్ వాహనంలో ఆసుపత్రికి తరలింపు

వాస్తవం : సిరిసిల్ల

సిరిసిల్ల పట్టణ పరిధిలోని బైపాస్ లో ప్రమాదం గాయాలతో పడి ఉన్న వ్యక్తిని అటు వైపు వెళ్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బిగితే సోమవారం అట్టి వ్యక్తిని గమనించి తన వాహనాన్ని అపి పైలెట్ వాహనంలో హుటాహుటిన జిల్లా ఆసుపత్రికి సకాలంలో తరలించి మానవత్వం చాటుకున్నారు.ప్రాణాపాయ స్థితిలో గమనించిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే గమనించి తక్షణం వైద్యశాలకు తరలించడం విశేషం.


# ఎల్లారెడ్డిపేట మండల రైతు సోదరులకు పోలీసు వారి విజ్ఞప్తి



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల రైతులకు ఎల్లారెడ్డిపేట ఎస్సై సూచన రైతులు పండించిన ధాన్యాన్ని రోడ్లపై ఆరబెట్టుకోవడం వలన రాత్రి సమయాల్లో వాటిని గ్రహించలేక రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. కావున రైతులెవరు రోడ్డుపై వరి ధాన్యాన్ని ఆరబోసి ప్రమాదాల కారణం కావద్దని తెలిపినారు. ఎవరైనా రోడ్డుపై ధాన్యం ఆరబెట్టిన ధాన్యం కారణంగా ప్రమాదాలు జరిగితే అట్టి యజమానిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎల్లారెడ్డిపేట ఎస్సై కె .రాహుల్ రెడ్డి తెలిపినారు.

# ఎమ్మార్పీఎస్ నాయకులు కలెక్టర్ కార్యాలయం ముందు నల్లజెండాలతో భారీ ప్రదర్శన

## సుప్రీంకోర్టు చీఫ్ జడ్జి బిఆర్ గవాయిపై జరిగిన దాడి నిరసిస్తూ



వాస్తవం : జైపూర్ ప్రతినిధి

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు సుప్రీంకోర్టు చీఫ్ జడ్జి బిఆర్ గవాయిపై జరిగిన దాడి నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సుందిళ్ల మల్లేష్ అధ్యక్షతన జరిగిన మంచిర్యాల్ కలెక్టర్ కార్యాలయం ముందు నల్లజెండాలతో భారీ ప్రదర్శన నిర్వహించి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ మంచిర్యాల జిల్లా ఇన్చార్జి లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ హాజరై మాట్లాడుతూ భారతదేశ అత్యున్నత ప్రధాన న్యాయమూర్తి పై దాడి జరగడం అంటే భారతదేశం మీద దాడి జరిగినట్టే అని దాడి చేసినటువంటి నిందితున్ని వెంటనే అరెస్టు చేసి, నిందితును వెనుక  ఎంతమంది ఉన్నారో వారిపై పూర్తి విచారణ జరిపించి వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ  నాయకత్వంలో దేశవ్యాప్త ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నావారు.ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుందిళ్ల మల్లేష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జలంపల్లి శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు చిప్పకుర్తి మల్లేష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గద్దల బానేష్ మాదిగ,మంతెన మల్లేష్ మాదిగ,నక్క అంజన్న మాదిగ,చకినారపు మల్లేష్ మాదిగ, రాసపాక మల్లేష్ మాదిగ, ఇరువురాల మల్లేష్ మాదిగ,వేల్పుల సతీష్ మాదిగ,అట్కపురం రాయమల్లు మాదిగ,ఎంఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జి చిప్పకుర్తి సతీష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సివియర్ నాయకులు గాలిపెల్లి సత్యనారాయణ ,తగరం శ్రీనివాస్ మాదిగ,అవునురి భూమయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగం సాధించిన కుమారి బుర్ర భువనకి అభినందనలు



వాస్తవం : సిరిసిల్ల

గ్రూప్ 2 తో ప్రభుత్వ ఉద్యోగం సాధించిన కుమారి బుర్ర భువన ని టిఆర్ టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్ అభినందించారు. తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ కుమార్తె కుమారి బుర్ర భువన  గ్రూప్ 2 కు ఎంపికై, కోపరేటివ్ అసిస్టెంట్ రిజిస్టర్‌గా నియమితులు కాబోతున్న సందర్భంగా తెలంగణ  రాష్ట్ర అధ్యక్షులుకటకం రమేష్, రాష్ట్ర మెంబర్షిప్ కన్వీనర్ సుంకి శీల ప్రభాకర్ రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిన్నగారి నారాయణ, టిఆర్ టి ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ కార్యవర్గం సిరిసిల్ల సోమవారం కుమారి బుర్ర భువన ను ఆత్మీయ సత్కారం చేసి, అభినందించి, ఆశీస్సులు అందజేశారు.ఈ సందర్భంగా టిఆర్ టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్ మాట్లాడుతూ..కుమారి బుర్ర భువన ఒకటి కాదు. రెండు కాదు, ముచ్చటగా మూడు ఉద్యోగాలు గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4, లకు ఎంపిక కావడం గర్వకారణం అన్నారు.నిజంగా కుమారి భువన కు జన్మనిచ్చిన తల్లిదండ్రులు అదృష్టవంతులు అభినందనీయులని అన్నారు. ఇదే స్ఫూర్తి, పట్టుదలను కొనసాగిస్తూ కుమారి బుర్ర భువన సివిల్ సర్వీసెస్ సాధించాలని ఆశీర్వదించారు.యువత చెడు దారి పట్టకుండా చిన్ననాటి నుండే మంచి లక్ష్యాలను, ఎంచుకొని, ఉన్నతమైన ఉన్నతమైన గమ్యాన్ని చేరేవరకు విశ్రమించకూడదన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ టిఎఫ్ రాష్ట్ర మెంబర్షిప్ కన్వీనర్ సుంకిశీల ప్రభాకర్ రావు, టిఆర్ టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్నగారి నారాయణ, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పోతుగంటి రమేష్, కోల వినయ్ కుమార్, గాజేంగి విష్ణు, మామిడాల రమేష్, సుల్తాన్ రాజు, గోలి రాధకిషన్, గుగులోత్ రమేష్ నాయక్, బూట్ల శ్రీనివాస్, పులి ప్రవీణ్ కుమార్, పెరుక వెంకటేశ్వరరావు, సామల రాములు, ఇప్పకాయల ప్రకాష్, లక్కె లక్ష్మీరాజం, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీకి హ్యూమన్ రైట్స్, అవినీతి నిరోధక జిల్లా ప్రతినిధులు కలయిక



వాస్తవం : సిరిసిల్ల

ఆర్ జి ఎన్ హ్యూమన్ రైట్స్, అవినీతి నిరోధక సంస్థ జిల్లా అధ్యక్షులు పోచవేని ఎల్లయ్య యాదవ్ అధ్యక్షతన  సిరిసిల్లలో  సోమవారం సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం సమస్త  చైర్మన్ దేవానంద్ నాయుడు, నేషనల్ సెక్రటరీ ఆకుల చందు, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర్య వంశీ, మాధవరావు పటేల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంతోష్ రెడ్డి ల ఆదేశాల మేరకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ని మర్యాదపూర్వకంగా జిల్లా హ్యూమన్ రైట్స్, అవినీతి నిరోధన జిల్లా సభ్యులు కలయిక చేశారు. యువత జిల్లాలో మాదకద్రవ్యాలకు, మద్యం చెడు వ్యసనాలకు అలవాటు పడింది యువత తప్పు మార్గంలో నడుస్తుందని, జిల్లాలో గంజాయి డ్రగ్స్ విచ్చలవిడిగా నడుస్తుందని పూర్తిస్థాయి నివారణ చేయాలని హ్యూమన్ రైట్స్ జిల్లా ఇంఛార్జ్ పంజా బాలరాజు కోరారు.యువతకు ప్రైవేటు కంపెని నందు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ కి కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పోచవేని ఎల్లయ్య యాదవ్, ఉపాధ్యక్షులు గొల్లపల్లి మహిపాల్, జిల్లా ఇంచార్జ్ పంజా బాలరాజు, జిల్లా సభ్యులు జింక శరత్ కుమార్, వేములవాడ అధ్యక్షులు చిగుర్ల తిరుపతి, బోయినపల్లి మండల అధ్యక్షులు పెద్ది శ్రీనివాస్, కోనరావుపేట మండల అధ్యక్షులు గద్ద మల్లేశం, రాజన్న రాజన్న జిల్లా జాయింట్ సెక్రెటరీ గొల్లపల్లి దావీదు, జిల్లా సలహాదారులు జక్కని అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పేరుతో రాజన్నను దూరం చేస్తారా

## కోట్లాది భక్తుల మనోభావాలను దెబ్బతీస్తారా?
## ఆలయ అభివృద్ధికి బిజేపీ వ్యతిరేకం కానేకాదు





వాస్తవం : వేములవాడ

రాజన్న అభిషేక ప్రియుడు కాబట్టి ప్రత్యేక సమయం కేటాయించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించాలి ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి గారి ఆదేశాలతో పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ దక్షిణ కాశీ గా పేరొందిన వేములవాడ రాజరాజేశ్వరస్వామి కోట్లాది ప్రజల ఇలవేల్పు. కష్టాలను, బాధలను మొరపెట్టుకుంటే కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం మన రాజన్న దైవం. కోడె మొక్కులకు పరవశించే పార్వతీ పరమేశ్వరులు కొలువైన పుణ్యక్షేత్రం. దూరభారాన్ని సైతం లెక్క చేయకుండా తెలంగాణసహా యావత్ దేశం నలుమూలల నుండి నుంచి నిత్యం 50 వేల మంది భక్తులు దర్శించుకునే పుణ్యధామం ఎములాడ. కేంద్ర ప్రభుత్వం గుర్తించిన పర్యాటక ప్రదేశాల్లో ఎక్కువ మంది భక్తులు సందర్శించే దివ్యధామం మన వేములవాడ. ప్రత్యేక పర్యాటక కేంద్రంగా గుర్తింపును కైవసం చేసుకున్న ప్రాంతం మన రాజన్న క్షేత్రం.ఇంతటి మహిమాన్విత క్షేత్రాన్ని అభివృద్ధి పనుల పేరుతో భక్తులకు దూరం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడమంటే తమ బాధలను దేవదేవుడికి చెప్పుకునే అవకాశాన్ని దూరం చేయడం కాదా? రాజన్నను దర్శించుకుందామని వస్తే భీమన్న వద్దకు వెళ్లాలని చెప్పడం కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీయడం కాదా? రాష్ట్ర ప్రభుత్వ చర్యలవల్ల రాజన్నను మాకు దూరం చేశారనే ఆవేదనతో భక్తులంతా రగిలిపోతున్నారు. దర్శన భాగ్యం లేకుండే చేస్తే ఆలయ శక్తి తగ్గుతుందనే ఆందోళనతో తల్లడిల్లుతున్నరు.భారతీయ జనతా పార్టీ రాజన్న ఆలయ అభివృద్ధికి వ్యతిరేకం కానేకాదు. భక్తుల మనోభావాలను పరిగణలోకి తీసుకుని రాజన్న దర్శన భాగ్యం కల్పిస్తూనే అభివృద్ధి పనులు చేపట్టాలన్నదే బీజేపీ డిమాండ్. అవసరమైతే రాజన్న క్షేత్రంలోనే ఆగమశాస్త్రం ప్రకారం శాస్త్రోక్తంగా బాలాలయాన్ని ప్రాణప్రతిష్ట చేసి భక్తులకు దర్శనం కల్పించాలి. అభివృద్ధిని అడ్డుకుంటున్నారని దుష్ప్రచారం చేస్తూ భక్తుల మనోభావాలను దెబ్బతీయాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదు. హిందూ దేవాలయాల పునర్నిర్మాణ చరిత్రను పరిశీలిస్తే .... దేశంలో ఎన్నో ప్రసిద్ధ ఆలయాలను అద్భుతంగా పునర్నిర్మించారు. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. దేశ చరిత్రలో ఇప్పటి వరకు ఏ ఆలయాన్ని కూడా అభివృద్ధి పేరుతో భక్తులను దూరం చేసిన దాఖలాల్లేవు. ఎక్కడా లేని వివక్ష ఎములాడలోనే ఎందుకు?ఎక్కడా లేనివిధంగా ఒక్క వేములవాడ లోనే ఇలా ఎందుకు చేస్తున్నారు? భక్తులకు ఎములాడ రాజన్న ఆలయ దర్శన భాగ్యం లేకుండా ఎందుకు నిషేధం విధిస్తున్నారు? రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో కోట్లాది మంది భక్తులు తల్లడిల్లిపోతున్నారనే సోయి లేకుండా అధికారం ఉందని అడ్డగోలు నిర్ణయం తీసుకోవడం ఎంత వరకు సమంజసం? హిందువుల మనోభావాలంటే ప్రభుత్వానికి అంత లెక్కలేని తనమెందుకు? అంతా మీ ఇష్టమేనా..? కుట్రపూరితమైన ఈ నిర్ణయం తో ఇక్కడి పుణ్యక్షేత్రం ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తున్నారా? మూలవిరాట్టును దర్శించుకునే అవకాశం లేకుండా భక్తులను నిషేధించడం హైందవ సమాజం విశ్వాసాలను దూరం చేయడం కాదా? ప్రగాఢమైన విశ్వాసంతో వచ్చే భక్తుల మనోభావాలను దెబ్బతీయడం కాదా? దీపావళి పండుగ తరువాత సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లాలనుకునే ప్రతి ఒక్కరూ తెలంగాణ సహా ఇతర రాష్ట్రాల నుండి సైతం ఎములాడ రాజన్నను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని అమ్మవార్ల బాట పడుతారు. ఇలాంటి సంప్రదాయం.. సంస్కృతి, ఆనవాయితీలకు తిలోదకాలిచ్చే దుశ్చర్య కాదా?అభివృద్ధి పేరుతో రాజన్నను దర్శించుకునే భాగ్యం భక్తులకు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును హిందూ సమాజమంతా ముక్తకంఠంతో ఖండిస్తోంది. హిందూ సంస్కృతి, సాంప్రదాయాలు, భక్తుల మనోభావాలను గౌరవించలేని వాళ్ల పాలకులుగా కొనసాగడం హిందూ సమాజ మనుగడకే పెను ప్రమాదం.మళ్లీ చెబుతున్నాం. రాజన్న ఆలయ అభివృద్ధికి బీజేపీ వ్యతిరేకం కానేకాదు. అన్ని ఆలయాల అభివృద్ధి సమయంలో ఏ విధానాలను, సాంప్రదాయాలను అనుసరించారో వాటినే ఇక్కడ కూడా అమలు చేయాలన్నదే భారతీయ జనతా పార్టీ అభిమతం. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. ఒకవైపు అభివృద్ధి పనులు చేస్తూనే శ్రీరాజరాజేశ్వర స్వామి దర్శన భాగ్యాన్ని కల్పించి భక్తుల మనోభావాలను గౌరవించాలి. లేనిపక్షంలో స్థల విశిష్టత, పురాణ ఇతిహాస చరిత్రను దృష్టిలో పెట్టుకొని కోట్లాది మంది భక్తుల మనోభావాలకు అనుగునంగా బీజేపీ ఉద్యమిస్తుంది. జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి. హిందూ సమాజమంతా ఒకతాటిపైకి వచ్చి బీజేపీ పోరాటాలకు మనస్ఫూర్తిగా మద్దతివ్వాలని వేడుకుంటున్నాం.హిందువుగా పుట్టిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ చర్యను మీడియా, సోషల్ మీడియా ఖండించడంతోపాటు నిరసన కార్యక్రమాల్లో ప్రత్యక్షంగా పాల్గొనాలని బీజేపీ పక్షాన పిలుపు ఇస్తున్నాం అని అన్నారు ఈ కార్యక్రమంలో రేనీ కింది అశోక్ బిల్లా కృష్ణ రేగుల శ్రీకాంత్ నామాల శేఖర్ మామిండ్ల లక్ష్మీరాజ్యం అన్నం నరసయ్య గుడిసె మనోజ్ తడక రాజు కోలా దన్ను పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదం పలువురికి గాయాలు



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలం సర్వాయి పల్లె గ్రామం వద్ద రోడ్డు ప్రమాదం. సంభవించినది, ఎల్లారెడ్డిపేట సింగిల్విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి కారు నాగం పేటకు చెందిన ద్విచక్ర వాహనానికి ఢీకొనడంతో నాగంపేట గ్రామానికి చెందిన వ్యక్తులకు తీవ్రగాయాలు అయినాయి.వీరిని ఎల్లారెడ్డిపేటలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నట్లు సమీప బంధువులు తెలిపారు..

# డిజేఎఫ్ జిల్లా మహిళ అధ్యక్షురాలుగా వోడ్నాల లత నియామకం



వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ

డిజెఎఫ్ పెద్దపల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలుగా వాస్తవం పెద్దపల్లి జర్నలిస్ట్ వోడ్నాల లత ను జాతీయ అధ్యక్షులు మనసాని కృష్ణ రెడ్డి,జాతీయ పిఆర్ఓ మామిడి స్వామి, రాష్ట్ర అధ్యక్షులు కోలా శ్రీనివాస్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తంగాలపల్లి అరుణ్ కుమార్,ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కన్నూరి రాజు నియామక ఉత్తర్వులు జరిచేయడం జరిగింది.ఈ సందర్భంగా మహిళా అధ్యక్షురాలు వోడ్నాల లత మాట్లాడుతూ జర్నలిస్టుకు ఇండ్ల స్థలాలు,జర్నలిస్టుల సమస్యలకై పోరాడుతానని డిజెఎఫ్ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.నన్ను మహిళా జిల్లాఅధ్యక్షురాలుగా నియమకానికి సహకరించిన జాతీయ,రాష్ట్ర,జిల్లా అధ్యక్షులకు డిజేఎఫ్ యూనియన్‌సభ్యులకుప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.






# వేణుగోపాలస్వామి గుడి కడదాం అన్ని కులాలు సహకరించగలరు



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట వేణుగోపాలస్వామి దేవస్థానం పునర్నిర్మాణం చేసుకుందామని కులాలు పెద్దలు సహకరించాలని భారతీయ జనతా పార్టీ మండల పక్షాన విలేకరుల సమావేశం ఏర్పాటు. చేసి వివిధ కుల సంఘాల నాయకులకు వివిధ రాజకీయ పార్టీ నాయకులకు గ్రామంలో గత మూడు సంవత్సరాలుగా గుడి నిర్మాణంలో జాప్యాన్ని కలిసికట్టుగా అందరం అభివృద్ధి చేసుకోవడానికి గ్రామ ప్రజలతో కలిసి బ్రహ్మోత్సవాలు మరియు నూతన గుడి నిర్మాణం కొరకై మరియు నూతన కమిటీ ప్రజలంతా ప్రజాప్రతినిధులు అంతా కలిసి రావాలని భారతీయ జనతా పార్టీ కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ చందుపట్ల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజలంతా వివిధ పార్టీ నాయకులు ఏకతాటిపై వచ్చి తలా ఒక్క వేయి రూపాయిలు జమ చేసుకొని ఏడు వేయిల జనాభా లో 70 లక్షల రూపాయలు జమ చేసుకొని గుడి నిర్మాణం మొదలుపెట్టడానికి అందరు కలిసి రావాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గంట బాలాకిషన్ గౌడ్ శ్రీ గాద రమేష్ మద్దుల బాల్రెడ్డి నేవూరి శ్రీనివాస్ రెడ్డి నంది నరేష్ పారిపల్లి సంజీవరెడ్డి దిటీ నరసయ్య వంగ శ్రీకాంత్ రెడ్డి బురక వేణు అంతర్పుల తిరుపతి పందిళ్ళ సత్య గౌడ్ చందుపట్ల రామిరెడ్డి అల్లం నవీన్ గాజుల దాసు మానక రాజు యాదవ్ సనుగుల ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదపు అంచుల్లో నేటి భారతీయ విద్యా వ్యవస్థ

## అడుగంటిపోతున్న విద్యా విలువలు

వాస్తవం : చిగురుమామిడి





విద్యార్థులు మార్కుల యంత్రాలుగా ఉన్నారు తప్ప విద్యా నైపుణ్యాలు ప్రమాణాలు దిన దినం కరువవుతున్నాయని ప్రముఖ మోటివేటర్ లైఫ్ స్కిల్స్ ట్రైనర్ అయిలపాక సాగర్ నేటి భారతీయ విద్యా వ్యవస్థలో మార్పులు రావాలంటున్నారు.నేటి రోజుల్లో విద్యార్థులకు మానవత్వం అసలే కానరావడం లేదని సోషల్ మీడియాలకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని కరాఖండిగా చెప్పడంలో సందేహం లేదు,ప్రమాదపు అంచులో నేటి భారతీయ విద్యా వ్యవస్థ ఉంది.మొక్కై వంగనిదే మానై వంగునా అన్న సామేత మనకు బాగ తెలుసు,చెట్టు మొక్కగా ఉన్నప్పుడే చక్కగా ఎదిగేలా చేస్తే అది మహా వృక్షంగా ఎదిగి దానినుండి మానవ మనుగడకు ఫలితం అందుతుంది,అలా దాని ఉనికిని చాటుకుంటోంది.అలాగే విద్యార్థి కూడా బాల్య దశ,కౌమార దశలోనే సరైన క్రమశిక్షణ,మానవ విలువలు అర్థం చేసుకొని వాటిని పాటిస్తే తన భవిష్యత్తు ఎంతో గొప్పగా ఉంటుంది.కానీ విద్యార్థులకు బాల్య దశలో నేర్పాల్సిన కనీస విలువలు నేటి విద్యా వ్యవస్థలో కానరావడమే లేదు.ప్రపంచానికి విలువలు నేర్పిన గొప్ప చరిత్ర గల భారతదేశ విద్య వ్యవస్థలో విద్యార్థులకి మాతృ దేవోభవ,పితృ దేవోభవ,ఆచార్య దేవోభవ,అతిథి దేవోభవ,అన్నదాత సుఖీభవ అనే పదాల అర్థం,భావం నేడు తెలియడం లేదు.కనీసం ఆ పదాలు పలకడానికి నోరు కూడా తీరగడం లేదు అనడంలో ఆశ్చర్యం లేదు.విద్యా వ్యవస్థలో ఉన్న విద్యా సంస్థలు విద్యార్థులను,పిల్లలను కేవలం మార్కుల యంత్రాలు,ర్యాంకర్లనుగా తయారు చేయడంలో అహర్నిశలు కష్టపడుతున్నాయి,నేటి ఆధునిక కాలంలో విద్యార్థులకు మానవత్వాన్ని కలగలిపిన మనుషుల్ని తయారు చేయడంలో బోధనా వ్యవస్థ పూర్తిగా విఫలం అవుతుందని చెప్పవచ్చు.నేటి రోజుల్లో తల్లిదండ్రులకు విలువ ఇవ్వని వారు భవిష్యత్ కాలంలో సమాజానికి దేశానికి దేశభక్తి విలువ ఎలా ఇస్తారు,ఇలా సమాజం పట్ల గౌరవం దేశం పట్ల దేశభక్తి బాధ్యతని పెంపొందించే విద్య వ్యవస్థలు నేడు కరువవుతున్నాయి.కేవలం ఒక ప్రశ్నకి సమాధానం దానికి మార్కులు అనే పద్ధతిలో ముందుకు సాగిపోతుంది విద్యా వ్యవస్థ కానీ విద్యార్థికి కావాల్సిన కనీస మౌలిక విలువలు జీవిత నైపుణ్యాలు నేర్పించక పోవడం ఆలోచించాల్సిన విషయం.దేశ చరిత్ర గొప్పతనం,సంస్కృతి గురించి విద్యా బుద్దులు నేర్పించాల్సిన  విద్యాలయాలు కనీసం ఆ దిశగా ఆలోచించట్లేదు కాబట్టి దేశ గొప్పతనం ఈ తరానికి తెలియడంలేదు.పుస్తకాలు చదువుతూ గ్రంథాలయాలల్లో విజ్ఞాన పొందుతూ ఆటస్థలాల్లో తోటి స్నేహితులతో సరదాగా గడుపుతూ ఎదగల్సిన బాల్యంలో విద్యార్థులు నేడు సోషల్ మీడియాకి బానిస అవుతున్నారు.దీనికి కారణం తల్లిదండ్రులు,విద్యాలయాలు అని మాత్రం చెప్పవచ్చు.ఎందుకంటే విద్యార్థుల ప్రవర్తన,నడవడిక ఎప్పటికప్పుడు పర్యావేక్షించకపోవడం ఒక కారణమే.మానవ విలువలు నేర్చుకోలేని బాల్యదశలో వికృత చేష్టలకు అలవాటు పడుతూ తల్లిదండ్రులు,కుటుంబ సభ్యుల పట్ల అగౌరవాభావంతో ఆలోచనలు చేస్తూ సమస్యల కూపంలో తేలిగ్గా పడుతున్నారు.నూటికి తొంభై మార్కులు తెచ్చుకుంటున్న విద్యార్థులు చిన్న చిన్న ఇంటర్వ్యూలలో ప్రశ్నలకి సమాధానాలు చెప్పకుండా అవగాహన లోపాలతో తెల్ల మొహం వేసుకుంటున్నారు.దానికి కారణం బట్టి పట్టించడమే,పుస్తకాలతో పాఠాలు ఎంతో అద్భుతంగా చెప్తున్న విద్యాలయాలు విలువలతో కూడిన జీవిత పాఠాలు నేర్పకపోవడం ఒక పెద్ద తప్పిదమే,పుస్తకాల జ్ఞానమే కాదు జీవిత జ్ఞానం కూడా నేర్పాలి విద్యాలయాలు.సోషల్ మీడియా ప్రభావం... ఫేస్‌బుక్ ఇన్స్టాగ్రామ్ యుట్యూబ్ ట్విట్టర్ మొదలైన సోషల్ మీడియా మాధ్యమాల్లో ఫాలోవర్స్ తగ్గితే బాధపడుతున్నారు విద్యార్థులు కానీ పరీక్షలలో మార్కులు తక్కువ వస్తే కనీస మానసిక బాధకూడా నేడు విద్యార్థులకు కలగడం లేదంటే సోషల్ మీడియా ప్రభావం వారిలో ఎంత పరిణతి చెందిందో చెప్పనక్కరలేదు.విద్యాలయాల్లో నేడు చదువు వ్యాపారంగా మారడంతో దేశభక్తి సామాజిక బాధ్యత లోపించింది.గత పది పదిహేను సంవత్సరాల క్రితం విద్యాలయాల్లో విద్యార్థులు ఎంతో నేర్పుతో ఉపాధ్యాయుల పట్ల సమాజం పట్ల భయంతో బాధ్యతతో ఉన్న పట్టింపులు నేడు కరువయ్యాయి.ఎందుకంటే విద్యార్థులు దారి తప్పిపోకుండా కనీస భయం చెప్తే అలా కాకుండా ఉపాధ్యాయులను శిక్షించడం వంటి కొన్ని చట్టాలు కూడా వారికి ఆసరాగా అందివచ్చాయి. కానీ విద్యా వ్యవస్థ కుంటు పడకుండా తల్లితండ్రులు విద్యా వ్యవస్థలు విద్యార్థులను నిరంతరం పర్యవేక్షిస్తూ దేశభక్తి, సామాజిక బాధ్యత పెంపొంపొందిస్తూ వారి ఉన్నత భవిష్యత్తుకు తోడ్పడుతూ నూతన ఉత్తేజాన్ని నింపాలి.అయిలపాక సాగర్,ఎంఎ బి.ఎడ్.మోటివేటర్,లైఫ్ స్కిల్స్ ట్రైనర్.

